# బీఆర్‌ఎస్‌లో ముమ్మరంగా చేరికలు

- కార్యకర్తలందరికీ సముచిత స్థానం
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానం
- బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలని పిలుపు



గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి ఎర్రబెల్లి

పర్వతగిరి, నవంబర్ 1 : పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌లో చేరికలు ముమ్మరంగా సాగుతున్నాయి. నియోజకవర్గంలోని పాలకుర్తి మండలం ముత్తారం గ్రామం కింది తండాకు చెందిన బంజారా నాయకులు 10 మంది, లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు సమ్మన్న, సోమయ్య, యాదగిరి తదితరులు, తొర్రూరు మండలం కంఠాయపాలెం గ్రామానికి చెందిన 10 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, తొర్రూరు మున్సిపాలిటీ ఐదో వార్డు దుబ్బ తండాకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు భూక్యా మోహన్, సీతారాం ఆధ్వర్యంలో 10 మంది, ఆరో వార్డుకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు భూక్యా దినేశ్ ఆధ్వర్యంలో 10 మంది, మహిళా లీడర్లు భూక్యా బన్నీ ఆధ్వర్యంలో 10 మంది, పాలకుర్తి మండలం పెద్ద తండాకు చెందిన ధరావత్ ప్రవీణ్, శ్రీను, రవి, రాములు, రాజు, రవి, లావుడ్యా కిషన్, వాలు, జుబీలాల్, నరేశ్, కిషన్, సురేశ్, యాకూబ్, నవీన్, రాయపర్తి మండలం కొలన్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వడ్డిరాజ్ బాలరాజు, వద్ది ఉమా, వద్ది కవిత, వద్ది చందు తదితరులు పర్వతగిరిలోని మంత్రి స్వగృహంలో బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయం కోసం పని చేయాలని కోరారు. ఎన్నికల తర్వాత వారి వారి గ్రామాల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.

### బీఆర్‌ఎస్ నాయకులతో సమావేశం..

పాలకుర్తి నియోజకవర్గంలోని రాయపర్తి మండలం ఊకల్, బీల్ నాయక్ తండా, బాలాజీ తండా, మహబూబ్‌నగర్, గణేశ్‌కుంట తండా, రాగన్నగూడెం గ్రామాల బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులతో పర్వతగిరిలో మంత్రి ఎర్రబెల్లి సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికీ వివరించి అత్యధిక మెజారిటీ తీసుకురావాలని కోరారు. బీఆర్‌ఎస్ విజయానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు.

## దాస్యం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరికలు

హనుమకొండ సిటీ, నవంబర్ 1: గ్రేటర్ పరిధిలోని 4వ డివిజన్ బిజెపి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బుధవారం డివిజన్ అధ్యక్షుడు కంజర్ల మనోజ్ ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పెద్దమ్మగడ్డలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వినయ్‌భాస్కర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో బీజేపీ డివిజన్ ఇన్‌చార్జి పేర్ల అశోక్, బొల్లం రాజేందర్, బొల్లం ప్రణీత్, పేర్ల నవీన్, అరుమళ్ల శివ, శేషు, గంగారం శ్రవణ్ కుమార్, భగతి క్రాంతి, గంగారపు సాయికుమార్, బొల్లం ప్రకాష్ రాజ్, కలకోట్ల నివాస్, పేర్ల దినేష్, భగతి రాకేష్, కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలు పోలెపాక వసంత, దవడ అమూల్య ఉన్నారు.



గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న చీఫ్ విప్ దాస్యం



గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అరూరి

## పలు పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లోకి..

కాశీబుగ్గ, నవంబర్ 1: గ్రేటర్ వరంగల్‌లోని 14వ డివిజన్ కారల్‌మార్క్స్‌కాలనీ, చాకలి ఐలమ్మనగర్ కాలనీలో వర్ధన్నపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఐలమ్మనగర్, కారల్‌మార్క్స్ కాలనీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం మౌలిక సదుపాయాలు కల్పిస్తానన్నారు. కాలనీవాసులు డప్పుచప్పుళ్లతో కోలాటాలు ఆడుతూ ఆరూరికి ఘనస్వాగతం పలికారు. ముకుమ్మడిగా తమ సంపూర్ణ మద్దతు పలికారు. కార్పొరేటర్ సులోచన, డివిజన్ అధ్యక్షుడు ముడుసు నర్సింహా, కేతిరి రాజశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

## మళ్లీ కారుదే సర్కారు

- ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



నందారంలో ఎమ్మెల్యే వొడితెల ప్రచారం

అక్కన్నపేట, నవంబర్ 1: ఎన్నికలు ఏవైనా గెలుపు బీఆర్‌ఎస్‌దేనని, వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అఖండ విజయాన్ని అందించాలని హుస్నాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని నందారం, కపూర్‌నాయక్‌తండా, తురుకవానికుంట, పోతారం(జే), ధర్మారం, మసిరెడ్డితండా, మల్‌చెర్వుతండా, రేగొండ, గోవర్ధనగిరి, బొడిగపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలప్పుడు వచ్చే పార్టీలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. పొరపాటున కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు వేస్తే మన బతుకులు ఆగమవుతాయన్నారు. మూడోసారి తనను ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చేస్తానన్నారు. డప్పుచప్పుళ్లు, మంగళహారతులు, బోనా లు, కోలాటాలుతో మహిళలు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగ తం పలికారు. జడ్పీవైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, ఎంపీపీ మాలోత్ లక్ష్మీబీలూనాయక్, జడ్పీటీసీ భూక్యా మంగ, నేషనల్ లేబర్ కోఆపరేటివ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజిని పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చల్లాకు మద్దతు తెలుపుతున్న లక్ష్మీపురం గ్రామ ముదిరాజ్‌లు

## బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం

- సంక్షేమ పథకాలే గెలుపునకు బాటలు : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా చేరికలు

పరకాల, నవంబర్ 1: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ విజయం ఖాయమని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గంలోని సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు సమితి మండల, గ్రామ కో ఆర్డినేటర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్లలో తెలంగాణ రాష్ట్రం దేశానికే మార్గదర్శకంగా మారిందన్నారు. రాష్ట్రంలో అమలైన పథకాలు, అభివృద్ధి, ప్రజలకు అందిన సంక్షేమాన్ని గడపగడపకు వివరించాలన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేసే విధంగా అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కాగా, విపక్ష పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, శ్రేణులు పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో నడికూడ మండలం కంఠాత్మకూర్ అంబేద్కర్ యువజన సంఘానికి చెందిన యువత, వెంకటేశ్వర్లపల్లికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ శ్రేణులు, పరకాల మండలం మల్లక్కపేటకు చెందిన విపక్ష పార్టీ శ్రేణులు, వెంకటాపురానికి చెందిన బీజేపీ వార్డు సభ్యుడు, సంగెం మండలం కాపులకనిపర్తికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ఆత్మకూరు మండలం పెంచికలపేటకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ ముఖ్య నాయకులు బీఆర్‌ఎస్ కండువాను కప్పుకున్నారు. వీరికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గులాబీ కంండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లాకు పరకాల మండలం లక్ష్మీపురానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు ఏకగ్రీవ మద్దతు తెలిపారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, జడ్పీటీసీ మొగిలి, నాయకులు గురిజపల్లి ప్రకాశ్‌రావు, ఆముదాలపల్లి అశోక్, నిప్పాని సత్యనారాయణ, రాజు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ పాలనలోనే గ్రామాల్లో అభివృద్ధి

- సీఎం కేసీఆర్ విప్లవాత్మక సంస్కరణలతో నెల్లుట్లకు జాతీయ అవార్డు
- బీఆర్‌ఎస్‌ను ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి



వడిచర్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

లింగాలఘనపురం, నవంబర్ 1 : పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని, ఈ నేపథ్యంలోనే గ్రామాల్లో చేపట్టిన సంస్కరణలతో నెల్లుట్లకు జాతీయ అవార్డు వచ్చిందని బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని నెల్లుట్ల, పటేలుగూడెం, నవాబుపేట, వడిచర్ల, నేలపోగుల, వనపర్తి, కొత్తపెల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ గ్రామ శాఖల అధ్యక్షులు మోటె వీరస్వామి, కరుణాకర్, రాము, దూసరి వెంకన్న,యాదగిరి, రాజశేకర్‌రెడ్డి, దూసరి గణపతిల అధ్యక్షతన బుధవారం జరిగిన ఆత్మీయ సమావేశాల్లో కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాలు పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలని సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలతో నెల్లుట్లకు రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ అవార్డు లభించిందన్నారు. ఇప్పటి వరకూ లింగాలఘనపురం, రఘునాథపల్లి మండలాలకు ఎమ్మెల్యేగా సేవ చేసే అవకాశం తనకు లభించలేదన్నారు. ఒక్కసారి అవకాశమిచ్చి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. నిస్వార్థంగా సేవ చేసి, అవినీతిరహిత సమాజాన్ని ఏర్పాటు చేయాలన్నదే తన ఎజెండా అన్నారు. నియోజకవర్గ ఓటర్ల ఆత్మగౌరవానికి ఎలాంటి భంగం కలుగకుండా, వారి విలువ పెంచేలా కృషి చేస్తానని కడియం శ్రీహరి అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైతే నెల్లుట్ల చెరువును సుందరీకరిస్తానన్నారు. ప్రస్తుతం జనగామ పట్టణం నుంచి నెల్లుట్ల చెరువులోకి వస్తున్న మురుగునీరును పైపు లైన్ ద్వారా వేరు చేస్తానన్నారు. నెల్లుట్ల వాగుపై చెక్ డ్యామ్ నిర్మింప జేస్తానన్నారు. పటేలుగూడెం, నవాబుపేట రైతులకు సాగు నీటి సౌకర్యం కలిగిస్తానన్నారు. వడిచర్ల వడ్డెరకాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, నవాబుపేట శ్రీకోదండరామస్వామి ఆలయానికి కామన్‌గుడ్‌ఫండ్(సీజీఎఫ్)నుంచి రూ.2.30 కోట్లను మంజూరు చేయించి ఆలయాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. నేలపోగుల, వనపర్తి, కొత్తపెల్లిలో సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాల కోసం ప్రత్యేకంగా కమ్యూనిటీ హాళ్లను నిర్మిస్తానన్నారు.

### కాంగ్రెస్ నేతలు మాటలు నమ్మొద్దు

ఎన్నికలు సమీపించడంతో మాయమాటలు చెప్పేందుకు వస్తున్న కాంగ్రెస్, బీజేపీ నేతల మాటలు నమ్మొద్దని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి ప్రజలను కోరారు. రైతుబంధు, పంట రుణాల మాఫీ, దళితబంధు, గొర్రెల పంపిణీ పథకాలకు నగదు బదిలీ నిలిపి వేయాలని కాంగ్రెస్, బీజేపీ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని తెలిపారు. సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపు ఉన్నారని, విపక్షాల మాటలను ప్రజలు నమ్మరని వివరించారు. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కడియం శ్రీహరి కోరారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, గవ్వల మల్లేశం, నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూపరాణి భూపాల్‌రెడ్డి, నర్సింగ్ రామకృష్ణ, గుర్రం బాలరాజుగౌడ్, నల్ల మైసయ్య, గొరిగె మల్లయ్య, గోసంగి కిష్టయ్య, బూడిద జయరాజేశ్వర్‌గౌడ్, బొల్లంపల్లి నాగేందర్, గుర్రం యాదగిరి, వంగ నాగరాజు, గాడిపెల్లి శ్రీనివాస్, దూసరి గణపతి, ఉడుగుల భాగ్యలక్ష్మి, గండి యాదగిరి, గుగ్గిళ్ల హరికృష్ణ, ఏదునూరి వీరన్న, కేమిడి యాదగిరి, గణేశ్, దూసరి సోమనర్సయ్య, బోయిని రాజు, తీగల సిద్ధుగౌడ్, కూకట్ల మల్లయ్య, గండి శ్రీనివాస్, జగ్గం ఆనంద్, కత్తుల శ్రీపాల్‌రెడ్డి, కడారి కృష్ణ, ఉంగరాల శ్రీధర్, గోలి రాజు, మేడె తిరుమల్, గట్టగల్ల శ్రీహరి, తుంగ స్రవంతి నాగరాజు, గాదెపాక విష్ణు, కొత్తకొండ గంగాధర్ పాల్గొన్నారు.